తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
గురువారం
6 నవంబర్ 2025
పేజీలు : 08

# దేదీప్యమానం కోటగుళ్ల దీపోత్సవం

- శివ నామస్మరణతో మార్మోగిన గణపేశ్వరాలయం
- ఉదయం నుండి కొనసాగిన భక్తుల రద్దీ
- స్వామి వారికి పంచామృతాలతో రుద్రాభిషేకం
- ఉసిరి మామిడి చెట్ల వద్ద దీపాలు వెలిగించిన మహిళలు
- భక్తులతో కిక్కిరిసిన ఆలయం
- పలువురు ప్రముఖుల ప్రత్యేక పూజలు




**గణపురం, నవంబర్ 05(జనం సాక్షి):** కార్తీక పౌర్ణమి పర్వదినాన దీపోత్సవంతో కోట గుళ్ళు దేదీప్యమానంగా భక్తులకు దర్శమిచ్చాయి. గణపేశ్వరాలయం కోట గుళ్ళు వేయి వెలుగుల కాంతులతో భక్తుల్లో భక్తి భావం నింపాయి. మండల కేం ద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయంలో కార్తీక పౌర్ణమి దీపో త్సవం సందర్భంగా ఉదయం అర్చకులు గంగాధర్ , జూలపల్లి నాగరాజు లు మొదట గణపతి పూజ నిర్వహించారు. తెల్లవారుజామున కార్తీక దీపాలను వెలిగించి పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తుల ధరలు వచ్చి స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవాన్ని పురస్క రించుకొని 21వేల దీపాలను వెలిగించారు. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆలయం ప్రాంగణంలో దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ ఆవరణలోని ఉసిరి, మేడి, జమ్మి, మారేడు వృక్షాల వద్ద దీపాలు వెలిగించి ప్రసాదాలు సమర్పించారు. సాయంకాల సమయంలో 6 గంటలకు ఆలయంలో ఏర్పాటుచేసిన 21 వేల దీపాల ను వెలిగించి పాఠశాలల విద్యార్థినీలు, మ హిళల సహకారంతో దీపోత్సవ కార్యక్ర మాన్ని పరిరక్షణ కమిటీ సభ్యులు ప్రారంభించారు. ఆలయంలో ఏర్పాటు చేసిన 21 వేలదీపాలు వెలిగించడంతో ఆలయ ప్రాంగణం మొత్తం దీపాల కాంతులతో విరాజిల్లింది.

### ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రముఖులు

గణపేశ్వరాలయం కోటగుళ్లలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలు సమర్పించారు అనంతరం మహిళలకు వాయినాలు సమర్పించారు. భూపాలపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్ గౌడ్ ఎస్ఐ రేఖ అశోక్ లు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించా రు. . దీపోత్సవ కార్యక్రమం సుమారు 5 గంటల పాటు కొనసాగింది.



## నూతన షావల్ యంత్రాన్ని ప్రారంభించిన జిఎం

**శ్రీరాంపూర్(జనంసాక్షి):** ఏరియా సింగరేణి జిఎం మునిగంటి శ్రీనివాస్ శ్రీరాంపూర్ ఉపరితల గనిలో 6.5 క్యూబిక్ మీటర్స్ హైడ్రాలిక్ షావల్ యంత్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థలో నూతన యంత్రాలను తీసుకువచ్చి వాటి ద్వారా బొగ్గు ఉత్పత్తిని పెంచడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అందులో భాగంగా శ్రీరాంపూర్ ఉపరితల గనిలో నూతన షావల్ యంత్రాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. నూతన యంత్రం ద్వారా ఒక రోజుకు 8500 క్యూబిక్ మీటర్ల ఓబి మట్టిని తీయగలిగే సామర్థ్యం ఉందని,యంత్రాన్ని సమర్థవంతంగా ఉపయోగించి శ్రీరాంపూర్ ఏరియా యొక్క నిర్దేశిత లక్ష్యాన్ని సాధించాలని తద్వారా ఏరియా లక్ష్యం చేరుకోవడానికి సులభతరం అవుతుందని పేర్కొన్నారు. ఉద్యోగులందరూ రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకతను సాధించటానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా,అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షుడు కే వెంకటేశ్వర్ రెడ్డి,ఇన్చార్జ్ ఏరియా ఇంజనీర్ సాంబశివరావు,ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ చిప్ప వెంకటేశ్వర్లు,గని మేనేజర్ శ్రీనివాస్,ప్రాజెక్ట్ ఇంజనీర్ నాగరాజు,గని రక్షణ అధికారి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోం

- మాజీ మంత్రి జోగు రామన్న
- ఎంపీ నగేష్ ఇంటిని ముట్టడించిన బీఆర్ఎస్ నేతలు
- జోగు రామన్న అరెస్టు, స్టేషన్‌కు తరలింపు
- పత్తి కొనుగోళ్లలో కొర్రీలు పెట్టడంపై తీవ్ర ఆగ్రహం
- అడ్డుకున్న పోలీసులు తీవ్ర ఉద్రిక్తత



ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి) : జిల్లాలో పత్తి పండించే రైతులకు తేమ పేరిట మోసం చేస్తే చూస్తూ ఊరుకోం అని బీ ఆర్ ఎస్ మాజీ మంత్రి జోగు రామన్న కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆదిలాబాద్జ జిల్లా కేంద్రంలో బుధవారం ఉదయం బీ ఆర్ ఎస్ నేతలు బీజేపీ ఎంపి నగేష్ ఇంటిని ముట్టడించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

వార్త మెయిన్ 7లో

## జాకారం గురుకులంలో జోనల్ లెవెల్ గేమ్స్‌కు సర్వం సిద్ధం

**ములుగు,నవంబర్05(జనం సాక్షి):** ములుగు జిల్లాలోని జాకారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల లో 11వ జోనల్ మీట్ క్రీడలు మూడు రోజులు జరగనున్నాయి సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల కార్యదర్శి కృష్ణ ఆదిత్య 2025-26 సంవత్సరానికి గాను ఆదేశాలు జారీ చేయడం జరిగింది. జూన్ 1 కాలేశ్వరం జోన్ నుంచి ఐదు జిల్లాల నుండి మొత్తం 11 విద్యాసంస్థలు ప్రతి విద్యా సంస్థల తరఫున 85 మంది చొప్పున అండర్ 14,అండర్ 17, అండర్ 19 మొత్తం దాదాపుగా 935 మంది విద్యార్థులు వరుసగా మూడు రోజులు ఆడనున్నారు. సెక్రటరీ ఆదేశాల ప్రకారం అన్ని ఏర్పాట్లు మరియు వసతులు కల్పించడం జరిగింది. అన్ని రకాల క్రీడలకు కావలసిన స్థలం కేటాయించడం జరిగింది. ఆరో



తారీకు జరగబోయే జోనల్ లెవెల్ క్రీడలకు ముఖ్య అతిథులుగా మంత్రివర్యులు దానసరి అనసూయ సీతక్క మరియు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సాంఘిక సంక్షేమ గురుకుల మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మరియు ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్ జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, ఎస్పీ శబరిస్ మరియు జిల్లా అధికారులను ఆహ్వానించడం జరిగింది. ప్రతి రోజు విద్యార్థులకు నాణ్యమైన ప్రత్యేకమైన భోజనం అందించడం జరుగుతుంది. అదేవిధంగా మంచి ఆహారం వసతులు కల్పించబడతాయి. ఈ కార్యక్రమంలో జాకారం గురుకులం పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.వెంకటేశ్వర్లు భూపాలపల్లి జిల్లా డిసిఓ గోల్కొండ బిక్షపతి,పీడీ వెంకటరెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ పిచ్చిరెడ్డి,అధ్యాపక బృందం సురేష్ బాబు, ప్రభాకర్ శ్రీను,సుధాకర్ ఉపాధ్యాయులు యాదగిరి, రామచంద్రం, బ్రహ్మచారి, రజిని, మమత, సదయ్య, దయానంద్, ముఖేష్ పిటి చంద్రమౌళి,పుల్లయ్య తదితర బృందం పాల్గొన్నారు.

## మొంథా తుఫాను ప్రభావం దేవాదుల కెనాల్‌కు గండి

### తక్షణ మరమ్మత్తు చేయాలని బీఆర్ఎస్ నేత డిమాండ్



**భీమదేవరపల్లి నవంబర్ 05(జనం సాక్షి)** మొంథా తుఫాను ప్రభావంతో దేవాదుల నార్త్ కెనాల్ తీవ్రంగా దెబ్బతిన్నది.కెనాల్ పొడవునా అనేక చోట్ల గండ్లు పడి పెద్ద ఎత్తున ఇసుక పేరుకుపోయి వ్యవస్థ దెబ్బతినిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మండల సురేందర్ తెలిపారు. బుధవారం భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్‌లో విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ,కెనాల్ తూము డి6 నుండి డి7 వరకు ముఖ్యంగా కొత్తపల్లి గ్రామ శివారులోని కొచ్చేరువుదగ్గర ఇనుపరాతి గుట్టల మధ్యుగా వచ్చే వరద కోతతో పాటు మంచిల్ల బండ పైనుంచి అధిక వరద ప్రవాహం రావడం వల్ల పెద్ద ఎత్తున గండ్లు ఏర్పడ్డాయి.అని వివరించారు.అలాగే కెనాల్‌లోకి భారీగా ఇసుక చేరి సూపర్ పాసేజ్ బాటమ్ లెవెల్ వరకు పేరుకుపోవడంతో నీటి ప్రవాహం ఆగిపోయి కెనాల్ నిండుగా వరద నీరు నిలిచిపోయిందని తెలిపారు.ఈ గండ్లు ప్రమాదకర స్థాయిలో ఉన్నందున మంత్రి పోన్నం ప్రభాకర్ వెంటనే సర్వే చేయించి పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తక్షణ మరమ్మత్తుల కోసం నిధులు విడుదల చేయాలి అని విజ్ఞప్తి చేశారు.కెనాల్ దెబ్బతిన్న ప్రదేశాలను అధికారులు తక్షణం పరిశీలించి రైతులకు మరింత నష్టం కలగకుండా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

## మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**తొర్రూరు, నవంబర్ 5 ( జనం సాక్షి ) :** మొంథా తుఫాన్ వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వం తక్షణమే స్పందించి అధికారులను క్షేత్ర స్థాయిలో పర్యటింపజేసి రైతులను పరామర్శించి రైతులను ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి కోరారు.ఈరోజు తొర్రూరు మండలం లోని అమ్మాపురం గ్రామంలో మొంథా తుఫాన్ వల్ల తీవ్రంగా నష్టం వాటిల్లిన పంట పొలాల్లో పర్యటించి పరిశీలించారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ మొంథా తుఫాన్ ప్రభావం పాలకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా రైతాంగాన్ని నిండా ముంచింది అని,ఆరుగాలం కష్టించి రాత్రనక పగలనక పండించిన పంట తీరా చేతికొచ్చే సమయానికి అకాల వర్షాలు రైతులను దారుణంగా దెబ్బ తీశాయని,మొంథా తుఫాన్ వల్ల రైతులు అన్ని విధాలా తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు పదివేల రూపాయలు నష్టపరిహారం ప్రకటించడం సరికాదని అవి రైతులకు ఏమూలకూ సరిపోవని, జరిగిన నష్టం చాలా పెద్దదని ఎకరాకు యాభై వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.పాలకుర్తి నియోజకవర్గంలో రైతాంగం తీవ్రంగా ఇబ్బందులు పడుతుంటే ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో బిజీబిజీగా ఉంది అని,ఇది చాలా దుర్మార్గం అని నమ్మి ఓట్లేసిన రైతులను నట్టేట ముంచిన ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి కి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడానికి రైతాంగం సిద్దం గా ఉన్నారని ఆయన తెలిపారు.మొంథా తుఫాను కారణంగా జరిగిన నష్టాన్ని బీజేపీ రాష్ట్ర నాయకత్వం మరియు కేంద్ర మంత్రి వర్యులు కిషన్ రెడ్డి మరియు బండి సంజయ్ గారల సహాయం తో ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ద్రుష్టికి తీసుకెళ్లి జాతీయ విపత్తుగా భావించి రైతులకు నష్టపరిహారం చెల్లించే విధంగా తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.రాబోయే రోజుల్లో పాలకుర్తి నియోజకవర్గ ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకొంటూ ప్రజల పక్షాన నిలబడి పోరుబాట పడుతామని, ప్రజా ఉద్యమాలు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్, తొర్రూరు రూరల్ మండలం అద్యక్షుడు గట్టు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, జిల్లా మాజీ కార్యదర్శి,మాజీ కౌన్సిలర్ కొలుపుల శంకర్, సత్యనారాయణ,తాటి జగదీష్,ధరావత్ ,గంధం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో కార్తీక పౌర్ణమి



**బెల్లంపల్లి, నవంబర్ 5, (జనంసాక్షి)**బెల్లంపల్లి నియోజకవర్గంలో బుధవారం కార్తీక పౌర్ణమి వేడుకలు భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఉదయాన్నే లేచి మంగళ స్నానాలు చేసి ప్రత్యేక పూజలు చేశారు. దీపాలు వెలిగించి ఇళ్లలో పూజలు చేశారు. గోదావరి పుణ్యస్నానాలు చేసి శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. శివయ్య మమ్మల్ని చల్లగా చూడవయ్య అని వేడుకు న్నారు. కొన్ని కారణాల వల్ల దీపావళి పండగ జరుపుకోలేని వారు కార్తీక పౌర్ణమి సందర్బంగా దీపావళి పండగ జరుపుకున్నారు. టపాసుల చప్పుళ్లతో కార్తీక శోభ దేదీప్య మానం అయింది.

## గ్రామీణ విద్యాభివృద్ధికి కృషి హడుప్సా కీలక బాధ్యతలు ఆదిరెడ్డికి



**భీమదేవరపల్లి, నవంబర్ 05 (జనం సాక్షి):**హనుమకొండ జిల్లా అన్‌ఎయిడెడ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (హడుప్సా) జిల్లా ఉపాధ్యక్షుడిగా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన ఎస్.ఆర్.కే స్కూల్ చైర్మన్ కాశిరెడ్డి ఆదిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.బుధవారం హనుమకొండలో జరిగిన హడుప్సా ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో ఆయనను ఉపాధ్యక్ష పదవికి ఎంపిక చేసినట్లు హడుప్సా నాయకులు తెలిపారు.ఆదిరెడ్డి గతంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ట్రస్మ మీడియా ఇన్‌చార్జ్‌గా వడుప్సా జిల్లా ఉపాధ్యక్షుడిగా, రాష్ట్ర ట్రస్మ ఉపాధ్యక్షుడిగా అలాగే గత 15 సంవత్సరాలుగా భీమదేవరపల్లి మండల అధ్యక్షుడిగా సేవలందించారు.విద్యారంగంలో ఆయన చేసిన సేవలు గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్య విస్తరణకు దోహదపడి విశేష గుర్తింపును తెచ్చిపెట్టాయని నాయకులు పేర్కొన్నారు.పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆదిరెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తాను.ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తాను.హడుప్సా కార్యకలా పాలను మరింత బలోపేతం చేస్తాను అని తెలిపారు.తన ఎంపికకు సహకరించిన రాష్ట్ర చీఫ్ అడ్వైజర్ యాదగిరి శేఖర్‌రావు, జిల్లా చీఫ్ అడ్వైజర్ వర్ధమాన్ జనార్ధన్, జిల్లా అధ్యక్షుడు తక్కల్లపల్లిబుజ్జిబాబు, నాయకులు రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శంకర్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, కోశాధికారులు, హడుప్సా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నీట మునిగిన మిర్చి తోటల పరిశీలించిన

### జిల్లా ఉద్యాన శాఖ అధికారి సునీల్ కుమార్



**మల్హర్,నవంబర్05(జనంసాక్షి)**మండల కేంద్రమైన తాడి చర్ల, ఎర్రగుంట శివారులో అధిక వర్షాల కారణంగా నీట మునిగిన మిరప తోటలను బుధవారం రోజున స్వయంగా పరిశీలించిన జిల్లా ఉద్యనా అధికారి కె. సునీల్ కుమార్.ఈ సందర్భంగా ఆయన రైతులతో చర్చించి పంటను రక్షించడానికి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.తక్షణ చర్యలు తోటల్లో నిల్వ నీటిని వెంటనే బయటకు వెళ్లేలా గుంటలు,కాలువలు త్రవ్వి డ్రైనేజీ సదుపాయాలు ఏర్పాటు చేయాలి.తోట చుట్టూ నీటి ప్రవాహం సులభంగా ఉండేలా కాల్వలు, నాళాలు శుభ్రం చేయాలి అనిఅన్నారు.ఈ కింద తెలిపిన నివారణ చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు వేరుల కుళ్ళు వ్యాధి నివారణ,అధిక తేమ కారణంగా వేరుల కుళ్ళు వ్యాధి వచ్చే అవకాశముందని దీని నివారణ కొరకు నీరు తగ్గిన వెంటనే ట్రైకోడెర్మా విరైడే లేదా ప్సూడోమోనాస్ ఫ్లోరసెన్స్ కలిగిన జైవ నాశనకారిని వేర్ల చుట్టూ పిచికారీ చేయాలి అనితెలిపారు.కిలో ట్రైకోడెర్మా ం వంద కిలోల పూడి ఆవు పేడ లేదా ఎరువులో కలిపి తోటలో చల్లడం ద్వారా వేరుల వ్యాధులను నియంత్రించవచ్చని తెలిపారు.జీవ సంబంధిత పద్ధతులతో పాటు అవసరమైతే రసాయనిక ఫంగిసైడ్‌లను కూడా వాడవచ్చని సూచించారు.రసాయనిక నియంత్రణ చర్యలలో భాగంగా, వేరుల కుళ్ళు నివారణకుకాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా/లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి లేదా మెటాలాక్సిల్‌ంమాంకోజెబ్ 2.5 గ్రా/లీటర్ నీటిలో కలిపి స్ప్రే చెయ్యాలి.మిరప మొక్కల పునరుద్ధరణ చర్యలు నీరు తగ్గిన తర్వాత, మొక్కలు తిరిగి పుంజు కునేందుకు హ్యూమిక్ యాసిడ్ లేదా అమినో యాసిడ్ 3 మి.లీ/లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి.అలాగే మైక్రోన్యూట్రియెంట్స్ కలిపి పిచికారీ చేయడం ద్వారా మొక్కలు పునరుద్ధరించుకుని ఆకులు తిరిగి పచ్చగా మారుతాయని తెలిపారు.రైతులకు తగిన జాగ్రత్తలు సూచించారు.

## 9న జిఎంపిఎస్ 3వ జిల్లా మహాసభను జయప్రదం చేయాలి

### గొల్లకురుమల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

### జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్



**చెన్నారావుపేట, నవంబర్ 5(జనం సాక్షి):** ఈనెల 9న నర్సంపేట పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్ లో జరిగే గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా మూడో మహాసభను జయప్రదం చేయాలని తెలంగాణ గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని జల్లి గ్రామంలో జిఎంపిఎస్ వరంగల్ జిల్లా మూడవ మహాసభ కరపత్రాలను ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గొల్ల, కురుమల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.గొల్లకురుమల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని ఆయన అన్నారు.ఎన్నికల్లో గొల్ల కురుమలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వృత్తి రీత్యా గొల్ల కురుమలు మూగజీవాలను మేపుటకు వెళ్ళినప్పుడు విష పురుగుల వల్ల, వివిధ రూపాల్లో చనిపోతున్నారని చనిపోయిన గొర్రెల కాపరుల కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని ఖాళీగా ఉన్న వెటర్నరీ పోస్టులను భర్తీ చేసి, మూగజీవాలకు ఎల్లవేళలా వైద్యం అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని, ప్రతి గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని తదితర సమస్యల పరిష్కారానికి వరంగల్ జిల్లా మూడవ మహాసభలో చర్చించి భవిష్యత్తు పోరాటాలకు సిద్ధమవుతామని తెలిపారు.ఈ జిల్లా మహాసభ జయప్రదం కై గొల్లకురుమలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బోయిన నాగరాజు, జక్క రవి, కాసాని ఎర్రన్న, మల్లయ్య, కాసాని సుధాకర్, జక్క వెంకన్న, వంగపండ్ల చిన్నరాజు, తొగరు కుమార్, రాజు, కట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ



**బెల్లంపల్లి, నవంబర్ 5, (జనంసాక్షి)**బెల్లంపల్లి నియోజకవర్గం వేమనపల్లి మండలం కేంద్రంలో బుధవారం 108 అంబులెన్స్ ను ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా 108 అంబులెన్స్ వాహనాల ప్రోగ్రాం మేనేజర్ సామ్రాట్ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. వేమనపల్లి ప్రాథమిక ఆసుపత్రి ఆవరణలో 108 అంబులెన్స్ వాహనం పనితీరు పరిశీలించారు. వాహనంలో ఉన్న వైద్య పరికరాలు, అత్యవసర సమయాల్లో వినియోగించే మెడికల్ ఎక్విప్మెంట్ని, వాహనంలో ఉన్న మందులను వాటి పనితీరును పరిశీలించారు. బాధితులకు మెరుగైన వైద్య అందించాలని సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందించారు. అత్యవసర పరిస్థితుల్లో వైద్యసేవలను వినియోగించుకోవాలని, ఎటువంటి ప్రమాదాల్లో అయినా 108 వాహనాన్ని వినియోగించుకోవాలని కోరారు. వాహన సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఇటీవలే అంబులెన్స్ వాహనంలో సుఖ ప్రసవం నిర్వహించిన స్థానిక సిబ్బందిని పనితీరును మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా 108 అంబులెన్స్ వాహనాల కార్యనిర్వాహణాధికారి బి సంపత్, వేమనపల్లి 108 వాహన ఈఎంటి జాడి స్వరూప, పైలట్ సంపత్ రెడ్డి పాల్గొన్నారు.

# రోగులకు పండ్లు పంపిణీ



**బెల్లంపల్లి, నవంబర్ 5, (జన ంసాక్షి)** బెల్లం పల్లి పట్టణంలోని వంద పడకల ఆసుపత్రిలో, రైల్వే స్టేషన్ లో, కాల్ టెక్స్ ఏరియాలో బుధవారం నెన్నెల మండల మాజీ కో అప్షన్ సభ్యుడు మహ్మద్ అబ్దుల్ ఇబ్రహీం జన్మదినం సందర్భంగా రోగులకు పండ్లు, బ్రెడ్డు, ఆహారం పంపిణీ చేశారు. రోగుల సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు సంబరాలు జరుపుకున్నారు. ఇబ్రహీం నెన్నెల మండలంలో ముఖ్య మైనార్టీ నాయకునిగా గుర్తింపు పొందారు. రెండుసార్లు మండల కో అప్షన్ సభ్యునిగా, సహకార సంఘం సభ్యునిగా, ఆయన సతీమణి అస్మా ఇబ్రహీం నెన్నెల సర్పంచ్ గా సేవలందించారు. ఇబ్రహీం యువసేన సభ్యులు ఇబ్రహీం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో నెన్నెల మాజీ సర్పంచ్ అస్మా ఇబ్రహీం, బిఆర్ఎస్ యూత్ నాయకులు దుర్గం కృష్ణస్వామి, సర్వర్, పసుల రవి, మహ్మద్ అబ్దుల్ తాజ్ బాబా, జంపాల బాపు, సింగతి సత్యనారాయణ, గాజు ప్రవీణ్, తోట సతీష్, పల్ల మహేష్ తదితరులు

## ఋష్యమూక వెంకటేశ్వర ఆలయంలో కార్తీక దీపోత్సవం

**రామకృష్ణాపూర్, నవంబర్ 05(జనంసాక్షి):** మందమర్రి మండలం బొక్కగుట్ట గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి ఋష్యమూక పర్వతంలో నెలకొన్న బాలాజీ వెంకటేశ్వర ఆలయంలో కార్తీక దీపోత్సవ వేడుకలు నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గిరి ప్రదర్శన చేసి దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. గోవింద నామాలతో పర్వత క్షేత్రం మారుమ్రోగింది. రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కృషితో ఆలయ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, త్వరలోనే నూతన హంగులతో వెంకటేశ్వర ఆల యాన్ని ప్రారంభించడంతో పాటు విద్య, వైద్యాన్ని జీయర్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ద్వారా ఇంగ్లీష్ మీడియం పాఠశాలను ఏర్పాటు చేయబోతున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలతో పాటు చుట్టూ ప్రక్కల ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థి మృతి



**బెల్లంపల్లి, నవంబర్ 5, (జనంసాక్షి)**బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం ఆవడం గ్రామంలో బేతు వర్షిత్ సాయి (14) అనే విద్యార్థి ఫుడ్ పాయిజన్ తో మృతి చెందినట్లు నెన్నెల ఎస్సై కే ప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం సాయంత్రం వర్షిత్ సాయి పాఠశాల నుంచి ఇంటికి వచ్చి అదే గ్రామంలో ఉంటున్న అమ్మమ్మ, తాతయ్య ఇంటికి వెళ్లి అక్కడ వాళ్ళతో కలిసి సాయంత్రం బగారా రైస్, చికెన్ తో భోజనం చేసి కొద్దిసేపు వాళ్ళతో గడిపి ఇంటికి వచ్చాడు. రాత్రి 9 గంటలకు మళ్ళీ అమ్మానాన్నలతో కలిసి పప్పుతో భోజనం చేసి పడుకున్నాడు. ఉదయం 3 గంటల ప్రాంతంలో కడు పులో నొప్పిగా ఉందని వర్షిత్ సాయి చెప్పగా స్థానిక ఆర్ఎంపి డాక్టర్ చూపించారు. అతను పరీక్షించి మంచిర్యాల ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించగా మంచిర్యాల మెడి లైఫ్ ఆసుపత్రికి తీసుకెళ్లి, ఉన్నత చికిత్స కోసం కరీంనగర్ తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించాడని వివరిం చారు. మృతుని తండ్రి బేతు కుమార్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రసాద్ వివరించారు.

# వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



**పరకాల, నవంబర్ 5 (జనం సాక్షి):**కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం రోజున పరకాల పట్టణంలో పలు దేవాలయాల్లో మహిళలు, భక్తులు ప్రత్యేక పూజలు, సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహి ంచారు. వేకువజామునే మహిళలు ఉసిరి, తులసి చెట్ల వద్ద దీపాలు వెలిగించి తులసి వ్రతాలను నోముకున్నారు. పట్టణంలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ భవాని కుంకుమేశ్వర ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు సంపత్ కుమార్ ఆధ్వర్యంలో సామూహిక సత్యనాం ాయణ వ్రతాలు చేయించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శివనామస్మరణ తో ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి.

# ఘనంగా రుద్రాభిషేకాలు



**నెక్కొండ,నవంబర్ 05( జనం సాక్షి ) :**నెక్కొండ మండల కేంద్రం లోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని భక్తులతో ఆలయం కిటకిటలాడింది. కార్తీక పౌర్ణమి పరమశివుడికి ప్రీతికరం కావడంతో భక్తులు పంచామృతాలతో అభిషేకం చేశారు . ఆలయ అర్చకులు బివిఎన్ శాస్త్రి ఆధ్వర్యంలో రుద్రాభిషేకం నిర్వహించి తీర్థ ప్రసాద వితరణ చేశారు. శివార్చనలు ,బిల్వార్చనలు సాగాయి. శివనామస్మరణతో ఆలయంలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. శ్రీ సీతారామచంద్ర స్వామి,భవాని పార్వతి పరమేశ్వరులను ,వాసవి అమ్మవారు, గణపతి నాగేంద్ర సుబ్రహ్మణ్యస్వామి వార లను భక్తిశ్రద్ధలతో కొలిచి మొక్కులు చెల్లించుకున్నారు.

# బుగ్గ శివాలయంలో కార్తీక సందడి

**బెల్లంపల్లి, నవంబర్ 5, (జనంసాక్షి)**బెల్లంపల్లి మండలం కన్నాల బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయం కార్తీక శోభ సంతరించుకుంది. ఉదయం నుంచే ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. భక్తులు ప్రత్యేక పూజలు చేసి, కోనేరులో కార్తీక దీపాలు వదిలారు. శివరామకృష్ణ భజన బృందం చేత అఖండ భజన కార్యక్రమం చేపట్టారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులకుతాకిడిముందేఊహించిఈఓబాపురెడ్డి అన్నిసౌకర్యాలు కల్పించారు



# అమరుల ఆశయ సాధనకై పోరాడుదాం నందిరామయ్య



**ఖానాపూర్ నవంబర్ 05 (జనం సాక్షి)**విప్లవ ఉద్యమంలో అమరులైన వీరుల ఆశ సాధనకై విప్లవ పార్టీలు పోరాడాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యుడు నంది రామయ్య పిలుపునిచ్చారు. బుధవారం సిపిఐ ఎమ్ ఎల్ ప్రజాపంథా మండల శాఖ అధ్యక్షుడు అంకుష్ రావు అధ్యక్షతన నిర్వహించిన అమరవీరుల సంస్మరణ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 100 సంవత్సరాల కమ్యూనిస్టు పార్టీ ఉద్యమంలో 58 ఏళ్ల భారత కమ్యూనిస్టు విప్లవ ఉద్యమంలో ప్రజల కోసం దేశ మార్పు కోసం ప్రజాతంత్ర సోషలిస్టు విప్లవం కోసం పోరాడిన ఎందరో ఉద్యమకారులు అసువులు బాషారన్నారు. వారి ఆత్మలను స్మరించుకుంటూ నవంబర్ ఒకటవ తేదీ నుండి ఏడవ తేదీ వరకు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అడవిని కాపాడుతున్న ఆదివాసులపై కుట్ర కేసులు పెడుతున్నారని ప్రభుత్వాల తీరును ఆయన తప్పు పట్టారు. అమరులను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ అమరవీరుల సంస్మరణ సభలో పార్టీ నాయకులు జక్కుల లచ్చన్న, మధు, లతోపాటు పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులపై దాడికి పాల్పడిన వ్యక్తుల అరెస్టు




**బెల్లంపల్లి, నవంబర్ 5, (జనంసాక్షి)**పోలీసులపై దాడికి పాల్పడి, పోలీసు విధులకు ఆటంకం కలిగించిన ఇద్దరు వ్యక్తులను బుధవారం అరెస్టు చేసినట్లు తాళ్ళగురిజాల ఎస్సై రామకృష్ణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం సెప్టెంబర్ 6న రాత్రి 11:30 సమయంలో బుధకలాన్ గ్రామంలో గణేష్ నిమజ్జనం ఉత్సవాల దగ్గర గొడవ జరుగుతున్నది అని డయల్ 100 కాల్ రావడం తో వెంటనే పోలీసు సిబ్బంది, కానిస్టేబుల్ శివశంకర్, హెడ్ కానిస్టేబుల్ శివకృష్ణ బుధాకలాన్ గ్రామంలోని గణేష్ నిమజ్జనం ఉత్సవాలు జరుగే ప్రాంతానికి వెళ్ళి అక్కడ గొడవ పడుతున్న వ్యక్తులను, గొడవ పడొద్దని ఆపుతుండగా ఆగుంపులో నుండి ఇద్దరు వ్యక్తులు వచ్చి దౌర్జన్యంగా యూనిఫామ్ లో ఉన్న పోలీసు కానిస్టేబుల్ పైన దాడి చేసి, పోలీసు విధులను ఆటంకపరిచినారని తెలిపారు. వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా పోలీసుల పైన దౌర్జన్యం చేసి విధులను ఆటంకపరిచిన వారిలో అదే గ్రామానికి చెందిన చింతకుంట్ల గణేష్, చింతకుంట్ల మహేష్ అని తెలిసిందన్నారు. నేరస్తుల కోసం గాలిస్తుండగా బుధవారం బుధకాలన్ లోని వారి ఇంటి దగ్గర పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్ కి తరలించామన్నారు. ఈసందర్భంగా ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ ప్రజా శాంతికి భంగం కల్గించినా, పోలీసుల పైన ఎవరైనా దాడులకి పాల్పడినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సిఏ పరీక్షలో రోహిత్ విజయకేతనం



**నెక్కొండ, నవంబర్ 5 ( జనం సాక్షి ):** నెక్కొండ మండల కేంద్రానికి చెందిన యువకుడు భూపతి రోహిత్ చార్టర్డ్ అకౌంటెన్సీ (సిఏ) పరీక్షలో ఉత్తీర్ణత సాధించి కుటుంబానికి, గ్రామానికి గౌరవం తెచ్చిపెట్టాడు. రోహిత్, ఎల్ఐసి ఏజెంట్‌గా పనిచేస్తున్న భూపతి వీరన్న, కుమారుడు. సాధారణ కుటుంబానికి చెందిన రోహిత్ కష్టపడి, పట్టుదలతో ఈ ప్రతిష్టాత్మకమైన సిఏ పరీక్షను పూర్తి చేశారు.ఈ విజయాన్ని పురస్కరించుకొని నెక్కొండ మండలంలోని ఆర్యవైశ్య సంఘ నాయ కులు, మండల ప్రజలు, రైతులు రోహిత్‌ను అభినందించారు. కష్టజీవుల కుటుం బం నుంచి సిఏ స్థాయికి ఎదిగిన రోహిత్ యువతకు ఆదర్శమని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## తన్నీరు హరీష్ రావును పరామర్శించిన బచ్చన్నపేట బి.ఆర్.ఎస్ నాయకులు



**బచ్చన్నపేట నవంబర్ 5 (జనంసాక్షి):** బచ్చన్నపేట మండల బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి పరమపదించినందున స్వర్గీయ తన్నీరు సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాలవేసి హరీష్ రావుని పరామర్శించి సంతాపం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షులు బోడిగం చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, అలింపూర్ మాజీ సర్పంచ్ నరెడ్ల బాల్ రెడ్డి , పార్టీ సీనియర్ నాయకులు మల్లవరం వెంకటేశ్వర్ రెడ్డి, PACS డైరెక్టర్లు కానుగంటి బాలచందర్, వేముల లక్ష్మణ్ గౌడ్, పట్టణ అధ్యక్షులు గంధమల్ల నరేందర్, పార్టీ నాయకులు జూకంటి కిష్టయ్య, మన్సాన్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు శాకంపల్లి రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

### ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు



**చెన్నారావుపేట, నవంబర్ 5(జనంసాక్షి):** కార్తీక పౌర్ణమి వేడుకలను మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. బుధవారం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ సిద్దేశ్వర ఆలయంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు బిక్షమయ్య శాస్త్రి, సాయి శాస్త్రి, గణేష్ శాస్త్రిలు వేదమంత్రాలతో పరమేశ్వరుడికి రుద్రాభిషేకాలు, అర్చనలు, కుంకుమ పూజలు చేపట్టారు. ఆలయం ఆవరణలో దీపాలను వెలిగించి పూజలు నిర్వహించారు. అనం తరం ఉసిరికాయలతో కూడిన కొమ్మలను ఇళ్లలో పెట్టుకొని శ్రీ మహావి ష్ణువుగా భావించి ప్రత్యేక ఆరాధన పూజా కార్యక్రమాలను చేపట్టారు. సాయంత్రం వేళలో ఈశ్వరాదన అభిషేకం గావించారు.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా అన్నదానం

**బెల్లంపల్లి, నవంబర్ 5, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని, ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని, దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా 2012 ఏప్రిల్ 13న ప్రారంబించామన్నారు. దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. నేడు 371వ సారి దాత కార్తీక పౌర్ణమి సందర్భంగా పేరు తెలపడానికి ఇష్టపడని గుప్త దాత దంపతుల సహకారంతో యాచకులకు, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా సుమారు 180 మందికి అన్నదానం చేశామన్నారు. ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కోసం మరింత మంది దాతలు ముందుకు రావాలని, సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు, జనహిత సేవా సమితి కార్యనిర్వాహక కార్యవర్గ సభ్యులు బిమిని కనకయ్య, నిచ్చకోల గురుస్వామి, వాలంటీర్లు ఎల్లల పోశం, శశివర్ధన్, పాల్గొన్నారు.



# క్రీడాకారిణులకు క్రీడా దుస్తుల పంపిణీ



**వరంగల్ ఈస్ట్, నవంబర్05 (జనంసాక్షి):** ప్రభుత్వ జూనియర్ కళాశాల రంగశాయిపేట క్రీడా మైదానంలో రంగశాయిపేట టీచర్స్ వెల్ఫేర్ సొసైటీ (ఆర్ .టీ. డ్యాబ్లు. ఎస్) ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా లో జరగబోయే 58వ రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీల లో పాల్గొనబోయే మన ఉమ్మడి వరంగల్ జిల్లా క్రీడాకారిణిలకు ట్రాక్షూట్స్(క్రీడా దుస్తులు) ను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు దామెరకొండ సదానందం మాట్లాడుతూ విద్యార్థినులు చదువే కాకుండా క్రీడల్లో కూడా బాగా రాణించాలని ఈ మధ్యనే మన భారత మహిళామణులు క్రికెట్ లో ప్రపంచకప్ సాధించి మహిళలలు తలుచుకుంటే సాధించలేనిది ఏది లేదు అని నిరూపించారు. ఆ స్ఫూర్తి తో మీరు కూడా రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో రాణించాలని మన ఉమ్మడి వరంగల్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలబెట్టాలని కోరారు.సంఘ ప్రధాన కార్యదర్శి జెడల శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ విద్యార్థినులు అన్ని క్రీడా రంగాల్లో రాణించాలని రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలలో ఆడే విధార్థినిలకు ప్రత్యేక స్పోర్ట్స్ కోటలో మంచి ఉద్యోగాలు లభిస్తాయని ఆరకంగా మీరు ముందుకు సాగాలన్నారు. అలాగే ప్రస్తుత ప్రభుత్వం కూడా క్రీడలను ప్రోత్సహిస్తూ క్రీడల పట్ల చాలా ఎక్కువ మొత్తంలో ఖర్చు చేస్తుంది మరియు క్రీడాకారులకు వెన్నుదన్నుగా నిలుస్తుంది, కాబట్టి మీరు రాష్ట్ర స్థాయి జాతీయ స్థాయి పోటీల్లో మన జిల్లాను మొదటిస్థానం ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యవర్గ సభ్యులు జక్కం దామోదర్, బొలిశెట్టి కమలాకర్, ఆరేళ్లి శ్రీనివాస్, చిమ్మని పెద్దిరాజు, వల్లాజి నర్సింహ స్వామి, బండ గౌరీశంకర్, పాక శ్రీనివాస్, మానుపాటి వెంకటేశ్వర్లు మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా క్రీడాకారిణిలకు క్యాంప్ కోచ్ పీడీ గోగు నారాయణ, అఖిల, శైలజ, నవ్య శ్రీ, జానకి , అనిత శిరీష కార్తిక కీర్తి మేఘన స్రవంతి నందు కావ్య లాస్య నందిని ఉదయశ్రీ శ్రీజ పాల్గొన్నారు.

## శివాలయలలో ఘనంగా కార్తీక మాస పూజలు



**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 05 (జనంసాక్షి) :** స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా కార్తీక మాసపూజలు ఘనంగా నిర్వహించారు.పలుఆలయాల్లో అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. భక్తులు కార్తీక మాసం సందర్భాన్ని పురస్కరించుకొని స్టేషన్ ఘణపూర్ పట్టణం నం దు గల మర్రిచెట్టు శివాలయం లో పూజారి రామలింగయ్యశర్మ ఆధ్వర్యంలో భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో రుద్రాభిషేకము అర్చనలు చేసి ఆలయ ఆవరణలో దీపాలు ముట్టించి తమగండాలు తొలగిపోవాలని దీప దానాలు చేసి మొక్కులు తీర్చు కున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పరమేశ్వ రుని దర్శించి తీర్థప్రసాదాలు తీసుకొని వేడుకోవడం జరిగింది. ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీనివాస్ శర్మ ప్రత్యేక పూజ నిర్వహించారు. చిల్పూర్ మండలం లోని ఫతేపూర్ గ్రామంలోగల బండలగట్టు శివాలయం లో భూగర్భ లింగానికి అర్చకుడు వేల్పుల గట్టయ్య స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్టేషన్ ఘన్పూర్ మండలంలోని తాటికొండ గ్రామంలో గల కిలగుట్టపై ఉన్నటువంటి సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు.

# శ్రీ రాజరాజేశ్వర స్వామి

## ఆలయంలో ప్రత్యేక పూజలు



**నల్లబెల్లి, నవంబర్ 05 (జనంసాక్షి):** కార్తీక పౌర్ణమి పర్వదినాన మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన పూజారులు పెండోట మురళీమోహన్ చారి, రాంప్రసాద్ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలతోపాటు ఉసిరి దీపాలతో పూజలు చేశారు. ఆల య ప్రాంగణం శివన్నామస్మరణతో మార్మోగింది. వేకువ జాము నుండే భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకొని ధూప దీప నైవేద్యాన్ని స్వామివారికి సమర్పించి ప్రత్యే క పూజలు చేశారు. ఆకాశదీప దర్శనాన్ని పురస్కరించుకొని ఆలయంలో సాయంత్రం ఏర్పాటుచేసిన ప్రత్యేక దీపాన్ని భక్తులు దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త తాటిపల్లి రవీందర్, ఆలయ కమిటీ అధ్యక్షుడు గందె శ్రీనివాస్ గుప్తా, పురం బద్రీనాథ్, మార్త మార్కండేయ, పాండవుల రాంబాబు, ముత్యాల కుమారస్వామి, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## వరద ముంపు ప్రాంత ప్రజలకు నిత్యావసర సరుకులు పంపిణీ



**వరంగల్ ఈస్ట్, నవంబర్ 05 (జనంసాక్షి):** వరంగల్ తూర్పు 28వ డివిజన్ లోని వరద ముంపు ప్రాంతాల్లోని సంతోష్ మాత కాలనీ సంతోష్ మాత కాలనీ 2 లో సుమారుగా 450 కుటుంబాలకు నిత్యవసర సరుకులు 16 రకాలు ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ గ్రేటర్ మున్సిపాలిటీ కమిషనర్ గారి చేతుల మీదిగా పంపిణీ చేయడం జరిగినది ఇట్టి సందర్భంగా గందే కల్పన నవీన్ కమిషనర్ చాహత్ వాజ్పాయ్ తో డివిజన్లోని ఉన్నటువంటి ప్రధాన సమస్యల గురించి చర్చించగా కమిషనర్ సానుకూలంగా స్పం దించడం జరిగినది. వారికి డివిజన్ కార్పొరేటర్ ధన్యవాదాలు తెలుప డం జరిగినది అలాగే మార్వాడి సమాజ్ వారు వరదలు వచ్చినప్పుడు కాలనీ వాసులందరిని ఆశ్రమం కల్పించినందుకు వారికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత డివిజన్లోని సమ స్యలను సానుకూలంగా పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో కొత్తపెల్లి రాజేష్ శంకర్ సింగ్ చకిలం సతీష్ బగల్ కళ్యాణ్ నరసింహారెడ్డి కనకాచారి బోయిని రవిపొకల రాము పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం సద్వినియోగం చేసుకోవాలి:చైర్మన్ సోమ్ భీంరెడ్డి

**నిర్మల్ బ్యూరో, నవంబర్05,(జనంసాక్షి):** ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసీ చైర్మన్ సోమా భీం రెడ్డి అన్నారు. మామడ మండలం పొన్కల్ గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్నరకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు,ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ గ్రేడ్ రకానికి క్వింటాల్కు రూ. 2,389, సాధారణ రకానికి రూ2. 369 మద్దతు ధర ఇస్తుందన్నారు. ధాన్యాన్ని దళారులకు విక్రయించవద్దని సూచించారు. ఇందులో వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్,అధికారులు, రైతులు పాల్గొన్నారు.



# మొద్దు నిద్ర వీడి పేదలకు ఇల్లు పంపిణీ చేయాలి



## సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు బందు సాయిలు

**తొర్రూరు , నవంబర్ 05 ( జనం సాక్షి).** : తొర్రూరు లో నిర్మాణం పూర్తయిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రభుత్వం అధికారులు స్థానిక ఎమ్మెల్యే మొద్దు నిద్ర వీడి వెంటనే ఇండ్లు పంపిణీ చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బందు సాయిలు అన్నారు. బుధవారం తొర్రూరు మండల కేంద్రంలోని గోపాలగిరి రోడ్ లో నిర్మాణం పూర్తయిన 280 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంచాలని డిమాండ్ చేస్తూ గత ఆరు నెలలుగా జరుగుతున్నటువంటి పోరాటానికి ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బంధు సాయిలు హాజరై మాట్లాడుతూ ఆరు నెలలుగా ఇల్లు పంచాలని ఆరు నెలలుగా అన్ని రకాలుగా ధర్నాలు నిరసనలు వినతి పత్రాలు చేస్తున్న అధికారులకు స్థానిక ఎమ్మెల్యేకు ప్రభుత్వానికి కనిపించడం లేదా అని విమర్శించారు. మహిళలందరూ కలిసి మహిళను గెలిపించుకుంటే మహిళా అభ్యున్నతికి పాటలు పడుతుందని సంకల్పంతో భారీ మెజారిటీతో గెలిపించి గద్దె ఎక్కిస్తే స్థానిక ఎమ్మెల్యే ఆరు నెలలుగా కూలి చేసుకుంటే గాని పూట గడవని పరిస్థితుల్లో మహిళలందరూ సంఘటితంగా నిరసనలు తెలుపుతున్నా కూడా ఒక్కసారైనా మహిళల వద్దకు వచ్చి హామీ ఇచ్చిన దాఖలాలు లేకపోవడం దురదృష్ట కరమన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే స్పందించి వెంటనే ఇండ్లు లేని నిరుపేద మహిళలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, తొర్రూరు మండల కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి యాకూబ్, మండల కమిటీ సభ్యులు దర్గయ్య, కొమ్మనబోయిన యాకయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు అమీర్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట కమిటీ లీడర్లు నాగమణి, సాయిలు, గద్దల మంజుల, నరేష్, హరి, సభ్యులు శ్రీను, యాకమ్మ, ఐలమ్మ, మంజుల, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం రైతులకు నేల ఆరోగ్య కార్డుల పంపిణీ



**గంగారం నవంబర్ 5 (జనం సాక్షి)**రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న "రైతు నేస్తం" కార్యక్రమం సందర్భంగా, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు ప్రారంభించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా గంగారం మండలంలో మొత్తం 4,428 నేల నమూనాలను సేకరించి, విశ్లేషణ అనంతరం రైతులకు నేల ఆరోగ్య కార్డులు పంపిణీ చేయబడ్డాయి.ఈ కార్డుల ద్వారా రైతులు తమ భూముల పౌష్టిక స్థితి, అవసరమైన ఎరువుల వివరాలు, పంటల మార్పిడి సూచనలు వంటి సమాచారాన్ని పొందగలరు. దీని ద్వారా పంట దిగుబడి పెరుగుతోందని, ఎరువుల వినియోగం సమతుల్యంగా ఉండి భూమి సారవంతం కాపాడబడుతుందని రైతులకు తెలపడం జరిగింది.మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ "రైతు నేస్తం కార్యక్రమం రైతులకు సాంకేతిక, శాస్త్రీయ అవగాహన పెంచడానికి ఒక మంచి వేదిక. నేల ఆరోగ్య కార్డులు రైతులకు భూమి పట్ల అవగాహనను పెంచుతాయి" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వేణు, వ్యవసాయ విస్తరణ అధికారులు,రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కారు బైకు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

**పెద్దవంగర నవంబర్ 05(జనం సాక్షి )** కారు బైకు ఎదురెదురుగా ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు సంఘటన మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానిక వివరాల ప్రకారం వర్ధన్నపేట మండలం నీలగిరి తండాకు చెందిన బానోతు గణేష్ తిరుమలగిరిలో తమ బంధువుల ఇంటికి వెల్లి పనులు ముగించుకొని తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో పెద్దవంగర శివారు రామచంద్ర తండా సమీపంలోకి రాగానే ఇనుగుర్తి గ్రామానికి చెందిన మాలి ప్రశాంత్ తొర్రూర్ నుండి కారులో హైదరాబాదు వెళుతున్న క్రమంలో అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టాడు. దీంతో ద్విచక్ర వాహనదారునికి గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం త్వరలోనే ఓ ప్రైవేట్ దావకానక తరలించారు.





# భక్తుల రద్దీతో దేవాలయాలు

**మరిపెడ, నవంబర్ 05 (జనం సాక్షి)**కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం మరిపెడ మండలం మరిపెడ పట్టణంలోని వివిధ ఆలయాలలో మరిపెడ శివాలయం అగస్తేశ్వర ఆలయం దేవాలయం, రామాలయం, అయ్యప్ప స్వామి దేవాలయంతో పాటు పట్టణంలోని అన్ని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం మరిపెడ పట్టణంలోని , రామాలయం దేవాలయంతో పాటు పట్టణంలోని అన్ని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచే భారీ సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకున్నారు. మహిళలు కార్తీక దీపాలు వెలిగించి, శివలింగానికి అభిషేకాలు జరిపి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం ప్రాధాన్యతను పురస్కరించుకుని భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# బాధ్యులను వెంటనే శిక్షించాలి

## తుడుం దెబ్బ డిమాండ్



**గంగారం నవంబర్ 5 (జనం సాక్షి)** మహబూబాబాద్ జిల్లా ముత్యాలమ్మ గూడెం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల లో 10 వ తరగతి చదుకుంటున్న గిరిజన అమ్మాయి గత నెల 31 వ తారీఖున ఆత్మహత్యయత్నానికి పాల్పడిన అమ్మాయి నీ గుట్టు చప్పుడు కాకుండా అమ్మాయి తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా ఎంజీఎం హాస్పటల్ వరంగల్ లో చేర్పించారు ప్రస్తుతం చావు బ్రతుకుల మధ్య చికిత్స పొందుతుంది. ప్రధాన ఉపాధ్యాయురాలు పరివేక్షణ నిర్లక్ష్యం వాళ్లనే అమ్మాయి ఆత్మహత్యకు పాల్పడిందని వెంటనే ఐటీడీఏ పీవో స్పందించి విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి-తుడుం దెబ్బ డిమాండ్ చేస్తుంది.కార్యక్రమం లో సువర్ణ పాక వెంకట రత్నం తుడుం దెబ్బ మహా-బాద్ జిల్లా అధ్యక్షులు,తుడుం దెబ్బ కొత్తగూడ %ఽ% గంగారాం మండలాల అధ్యక్షులు పూనేం సందీప్ , పెనక వెంకన్న,ఇర్ప రవి డిమాండ్ చేశారు

# ఉద్యోగ పదోన్నతి సన్మాన మహోత్సవం



**గంగారం నవంబర్ 5 (జనం సాక్షి)** గంగారం మండల కేంద్రము లో "మిత్రలాభ" కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో భూర్క నాగలక్ష్మి,యాకయ్య ములుగు జి సి సి మేనేజర్ను ఘనంగా సన్మానించారు. జి సి సి సేల్స్ మెన్ స్థాయి నుండి అంచెలంచెలుగా ఎదుగుతూ ములుగు జిల్లా జి సి సి మేనేజర్ పదోన్నతి పొందిన యాకయ్య ఎంతో క్రమశిక్షణతో వృత్తి నిబద్ధత తో ఈ స్థాయిని అధిరోహించటం మా అందరికీ మార్గదర్శకులుగా నిలవటం ఎంతో ఆనందదాయకం పలువురు కుటుంబ సభ్యులు ప్రశంసలూ కురిపించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు మిత్రలాభ కుటుంబ అధ్యక్షులు ఇర్పా బుచ్చి రాములు, ప్రధాన కార్యదర్శి మొల్కం లక్ష్మినర్సు , ముడిగ రామచందర్, సువర్ణ పాక పాపారావు, ఇర్ప అనంతరావు, శ్రీ చుంస సారయ్య, శ్రీ ఈసం క్రిష్ణ, శ్రీ జెజ్జరి లక్ష్మినర్సు, మోకాళ్ళ సమ్మయ్య, చుంచ మహెందర్, చుంచ శ్రీనివాస్, వాసం కొమ్మయ్య, ఈసం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# మండల వ్యాప్తంగా కార్తీక పౌర్ణమి పండుగ వేడుకలు



**పెద్దవంగర నవంబర్ 05(జనం సాక్షి )** కార్తీక పౌర్ణమి పండుగ వేడుకలు బుధవారం మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో శివాలయం ఆలయంలో మండల కేంద్రంలో శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో భక్తులతో కిటకిటలాడింది భక్తి శ్రద్ధతో భక్తులు శివయ్యను దర్శించుకున్నారు. ఆలయ పూజారి వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ మాట్లాడుతూ. కార్తీక పౌర్ణమి పండుగ విశ్లేషణ గురించి భక్తులకు తెలియపరిచారు. దీపారాధనకు ఎంతో విశిష్టత ఉంది. శివాలయాలు, వైష్ణవాలయాలు మరియు నదీ తీరాలలో భక్తులు పెద్ద ఎత్తున దీపాలు వెలిగిస్తారు. చాలా మంది 365 వత్తులతో దీపాన్ని వెలిగిస్తారు, ఇది ఏడాది పొడవునా పూజించిన ఫలితాన్ని ఇస్తుంది.కార్తీక పౌర్ణమి రోజున చేసే పూజలు, వ్రతాలు, దానధర్మాల ఫలితం సాధారణ రోజుల్లో చేసే వాటి కంటే కోటి రెట్లు అధికంగా ఉంటుందని పురాణాలు చెబుతున్నాయి.తెలిపారు..

# అసలే మూలమలుపు...ఆపై మొక్కల అడ్డు

## పొంచి ఉన్న ప్రమాదం



**మంగపేట నవంబర్05 (జనంసాక్షి)** మూలమలుపుల భారీగా చెట్లు పెరిగి ప్రయాణంలో వాహనాలు కనిపించడం లేదంటూ ఏ సమయంలో ప్రమాదం పొంచి ఉందనే భయంతో బిక్కుబిక్కుమంటూ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నామని వాహనదారులు ఆరోపిస్తున్నారు. మండలంలోని బోరు నరసాపురం నుంచి చెరుపల్లి రోడ్డుమార్గం మధ్యలో ఉన్న మూలమలుపుల వద్ద పిచ్చి మొక్కలు భారీ ఎత్తున పెరిగి అటు వైపు, ఇటు వైపుగా వచ్చే వాహనాలు మూలమలుపుల వద్ద కనిపించడం లేదంటూ వాహనదారులు తమ ఆవేదన వ్యక్తపరిచారు. ఈ మార్గం ద్వారానే సుమారు 6 గ్రామాల ప్రజలు నిత్యం వాహనాలు ద్వారా ప్రయాణాలను కొనసాగిస్తున్నారని ఎప్పుడు ఏ ప్రమాదం మూలమలుపుల వద్ద పొంచి వస్తుందో అని భయానికి గురవుతతూ ప్రయాణాలను కొనసాగిస్తున్నామని వాహనదారులు వాపోయారు. ఈ విషయంపై వెంటనే పంచాయతీ రాజ్ అధికారులు స్పందించి మూలమలుపుల వద్ద చెట్లను తొలగించాలని ప్రజలకు ఎటువంటి ప్రమాదాలు జరగక ముందే చర్యలు చేపట్టవలసిందిగా వారు కోరారు.

# పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించండి

## పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్



**ఆత్మకూరు, నవంబర్ 5 (జనంసాక్షి)** :జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నిక నేపథ్యంలో3 వ రోజు కాంగ్రెస్ పార్టీ ఎమెమ్మెల్యే అభ్యర్థి శ్రీ నవీన్ యాదవ్ గెలిపే లక్ష్యం గాజూబ్లీహిల్స్ నియోజక ˇవర్గం ఎర్రగడ్డ, రహమత్ నగర్ ఇంచార్జి కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాఓరెడ్డి సూచనలతో పలు కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ యొక్క ఇంటింటి ఎన్నికల ప్రచారంలో ఎస్సీ సెల్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు పెరమాండ్ల రామకృష్ణ, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ పోలె భాస్కర్,ఆత్మకూర్ మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు రేగుల రాజు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల ముఖ్యులు,డైరెక్టర్లు,యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు

## కార్తీక పౌర్ణమితో రద్దీగా మారిన ఆలయాలు



**మంగపేట నవంబర్ 05( జనంసాక్షి)**కార్తీక పౌర్ణమి సందర్భంగా మండల వ్యాప్త ంగా అన్ని ఆలయాల్లో భక్తు లతో రద్దీగా మారి కిటకిట లాడాయి. భక్తులు తెల్లవారు జాము నుంచి భక్తులు ఆలయాలకు క్యూ కట్టారు. మహిళలు భక్తి శ్రద్ధలతో పౌర్ణమి సందర్భంగా నాగదేవతకు పుట్టలో పాలు పోసి మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం శివాలయాలకు వెళ్లి దీపాలు వెలిగించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే భక్తులు ఉదయం నుంచే ఉపవాసాలు ఉంటూ భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి సాయంత్రం వేళలో ఉపవాస దీక్షలను ముగించారు. మండల కేంద్రంలోని చంద్రశేఖర స్వామి సన్నిధిలోనీ గర్భాలయంలో శివలింగానికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. గోదావరి నుంచి తీసుకొచ్చిన జలాలతో శివలింగానికి అభిషేకాలు నిర్వహించారు. అలాగే మండలంలోని కొత్తపేట శ్రీ కోదండ రామాలయంలో సాయంత్రం సమయంలో మహా కర్పూర జ్వాలా తోరనోత్సవం నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మహా అన్నదాన కార్యక్రమంలో సుమారు 1000 మందికి పైగా భక్తులు పాల్గొన్నారు.

# గెరిల్లా యోధుడు నల్ల నర్సింహులు



**పాలకుర్తి, నవంబర్ 05(జనంసాక్షి)** వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు. గెరిల్లా యుద్ధ నాయకుడు. మహోన్నత పోరాట యోధుడు కామ్రేడ్ నల్ల నర్సింహులు అని. సీపీఐ (ఎం-ఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఉన్న నర్సింహులు వర్ధంతిని పురస్కరించుకొని విగ్రహానికి జిల్లా కార్యదర్శి సాంబయ్యతో కలిసి రమేష్ రాజా పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన రైతాంగ సాయుధ పోరాటంలో నర్సింహుల పాత్ర చాలా గొప్పదని అన్నారు. దోపికి గురవుతున్న ప్రజలను సమీకరించి దళాలను నిర్మాణం చేసి మిలటరీ, సైన్యాలను, పోలీస్ బలగాలను, భూస్వామ్య శక్తులను ఎదుర్కొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు రాష్ట్ర నాయకులు రజిత, తాళ్లపల్లి మల్లయ్య, మండల కార్యదర్శి కొనకటి కలింగరాజు, గ్యార రాజు, సారయ్య, సుధాకర్, రవి వర్మ, క్రాంతి ఉన్నారుపద్మశాలి సంఘం ఆధ్వర్యంలో... మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం మండల కమిటి అధ్వర్యంలో బుధవారం నల్ల నర్సిం హులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల ఆధ్యక్షుడు మాచెర్ల సారయ్య మాట్లాడుతూ విప్లవాల పురిటి గడ్డ జనగాం ప్రాంతంలో నల్ల నర్సింహులు గొప్ప పోరాట యోధుడని అన్నారు. విస్నూరు దేశముఖ్ రాపాక రాంచంద్రారెడ్డిని గడగడలాడించిన పోరాట యోధుడని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు దేవసాని కృపాకర్, సుదర్శన్, శ్రీరామ్ సుధాకర్, బిట్ల రాంప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు : తోట రమేష్

### ప్రభుత్వం కేటాయించిన కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి



**మంగపేట నవంబర్ 05 (జనంసాక్షి)**రైతులు మధ్య దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు అని ది రైతు సహకార సంఘం చైర్మన్ తోట రమేష్ అన్నారు. బుధవారం ఆయన వాడగూడెం, మల్లూరు, నరసింహసాగర్, బుచ్చంపేట, బోర్ నర్సాపురం గ్రామాల్లో పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కేటాయించిన కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని అన్నారు. ప్రభుత్వం గ్రేడు ఎ రకానికి రూ.2389, కామన్ రకానికి రూ.2369 మద్దతు ధర కేటాయించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో సీఈవో అల్లి గౌరమ్మ, సొసైటీ వైస్ చైర్మన్ కాడబోయిననరేందర్, పిఎసిఎస్ డైరెక్టర్లు డేగల ఆదినారాయణ, నర్రా శ్రీధర్, రైతులు మైల జయరాంరెడ్డి, పూజారి సమ్మయ్య, పూసాల కనకం మైల శ్రీనివాసు, కొత్త సత్యనారాయణ, గంట మహేష్, చిట్టి తిరుపతి, కాండ్రా వెంకటేశ్వర్లు, రేసు రమేష్, ఏడుపుగంటి దేవేందర్, ఉడుగుల శ్రీనివాస్, ధాన్యం కొనుగోలు సెంటర్ల ఇంచార్జి లు సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**పరకాల, నవంబర్ 5 (జనం సాక్షి):**ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని,గ్రామాల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందనీ పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు .బుధవారం గీసుగొండ మండలంలోని వంచనగిరి ,శాయంపే ట,ఊకల్, మచ్చాపూర్, ఎలుకుర్తి హవేలీ,మనుగొండ,గీసుగొండ గ్రామా లలో సి ఆర్ ఆర్ ఎస్సి సబ్ ప్లాన్ నిధులతో ఎస్సీ కాలనీ లలో చేపట్టిన 1కోటి 57 లక్షల73వేల సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అంతకుముందు డీజే, డప్పు చప్పుళ్ళు, కోలాటాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని,ముఖ్యంగా ఎస్సీ కాలనీలలో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు తెలిపారు.పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు.పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని, ఇది ప్రజల ప్రభుత్వం అని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి పేరుతో దోచుకున్నారని,ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పరకాల డైరీ ని ఏర్పాటు చేయబోతున్నామన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ 500 బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు, సీఎంఆర్ఎఫ్ ,కళ్యాణ లక్ష్మి, తదితర సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందజేస్తున్నామనితెలిపారు.అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# భక్తులతో కిటకిటలాడిన పంచలింగాల శివాలయం



**ఆత్మకూర్, నవంబర్ 5 (జనంసాక్షి):**అతి ప్రాచీన పంచలింగాల శివాలయంలో కార్తీకమాసోత్సవాన్ని పురస్కరించుకొని వేద పండితుల పర్యవేక్షణలో పంచలింగాలకు ఉదయం 5 గంటల నుంచి పంచ అమృతాలతో అభిషేకాలను నిర్వహించారు. బుధవారం ఆత్మకూర్ మండల కేంద్రంలోని భారత దేశంలోని ఏకైక దక్షిణముఖ పంచలింగాల శివాలయములో ఉమ్మడి వరంగల్ జిల్లా నలుమూలల నుండి భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో విశేష అభిషేకాలు నిర్వహించి, భక్తులు దేవాలయ ప్రాంగణంలో ఉసిరికాయ దీపాలు పిండి దీపాలను వెలిగించి విశేష పూజలు నిర్వహించారు. అలాగే పండితులకు దీప దానాలు చేసి తరించారు. పంచలింగాల శివాలయములో శివనామస్మరణతో హర హర మహాదేవ శంభో శంకర అంటూ నామస్మరణతో మారుమోగింది. దామెర మండల ఎస్సై అశోక్ దంపతులు, దామెర వ్యవసాయ అధికారి రాకేష్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక అభిషేకాలను నిర్వహించారు. అధికారులు ప్రజాప్రతినిధులు విశేష పూజలు నిర్వహించి శివపార్వతుల అనుగ్రహానికి పాత్రులు అయినారు. వేద పండితులు వచ్చునూరి శ్రవణ్ శర్మ, శరత్ శర్మలు భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. సాయంత్రం జ్వాలాతోరణం, దీపాలంకరణ, ఆకాశ దీపోత్సవం వేడుకలు ఘనంగా ఆలయ కమిటీ బృందం వంగాల బుచ్చిరెడ్డి, రేవూరి జయపాల్ రెడ్డి, పొగాకుల ప్రభాకర్ గౌడ్, కమిటీ బృందం నిర్వహించారు.

## మతసామరస్యాన్ని చాటిన ముస్లిం యువకుడు



**కొత్తగూడ నవంబర్ 5 జనంసాక్షి:**మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం లో ముస్లిం యువకుడు సల్మాన్ పాషా మాలధారణ ధరించిన అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు చేసి మరోమారు మత సామరస్యాన్ని చాటాడు.అయ్యప్ప స్వాములకు సల్మాన్ స్వయంగా దగ్గరుండి ఆహారం వడ్డించాడు.హిందూ-ముస్లిం భాయి భాయి అనే పదానికి ప్రతీకగా నిలిచినా సల్మాన్ పలువురికి ఆదర్శప్రాయుడని అభినందించారు.తమకు అల్పాహారం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని అయ్యప్ప స్వాములు తెలిపారు.అయ్యప్ప స్వాములు అతడిని నిండు మనసుతో ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో గురు స్వామీ యాదగిరి గోవర్ధన్, వాసం వీరస్వామి, వాసం సురేష్, అజ్మీరా రమేష్, గంగిశెట్టి రాకేష్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణం కాపాడదాం వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య

**నెక్కొండ, అక్టోబర్ 5 (జనం సాక్షి ):** నెక్కొండ మండలం కేంద్రంలోని చంద్రుగొండ గ్రామంలోని క్రాంతి హై స్కూల్ శృతి 9వ తరగతి విద్యార్థినీ పుట్టినరోజు సందర్భంగా వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య, హై స్కూల్ ఆవరణంలో విద్యార్థిని శృతి తో భౌగుణ పూల మొక్కను నాటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ మనుగడకు చెట్లే మూలాధారం కాలుష్యం నివారించాలంటే పర్యావరణం పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి చెట్లను పెంచాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి విజయవంతులు కావాలని భగవంతుని వేడుకుని వన ప్రేమికుడు సమ్మయ్య శృతికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు టీచర్లు తదితరులు పాల్గొన్నారు. క్రాంతి హై స్కూల్ ప్రిన్సిపల్ శ్రీరాముల నాగేశ్వర్, మాట్లాడుతూ వన ప్రేమికుడు సమ్మయ్యను అభినందించారు. స్వచ్ఛందంగా ప్రకృతి పరిరక్షణకు కృషి చేస్తున్నందుకు గాను పాఠశాల గుడి, తదితర ప్రదేశాలలో మొక్కలు నాటడం పై సంతృప్తిని వ్యక్తపరిచారు. వన ప్రేమికుడు నలగొండ సమ్మయ్యను అభినందించడం జరిగింది.



# క్షీరగిరిపై వైభవంగా అఖండజ్యోతి దివ్య దర్శనం

- **శివనామ స్మరణలతో మార్మోగిన సోమేశ్వరాలయం**



**పాలకుర్తి, నవంబర్ 05(జనంసాక్షి) :** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీసోమేశ్వరలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కార్తిక పౌర్ణమి సందర్భంగా బుధవారం రాత్రి క్షీరగిరి కొండ పైన అఖండజ్యోతి భక్తులకు దర్శనమిచ్చింది. అంతకు ముందు స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సోమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం కింది భాగాన మెట్ల నుంచి లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని వెలిగించి. గుట్ట చుట్టూ గిరి ప్రదక్షిణ చేసి. శ్రీ స్వామి రామానంద ప్రభూజీతో కలిసి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి గుట్ట శిఖరంపైన ఆఖండజ్యోతి ప్రజ్వలన చేశారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు గుట్ట చుట్టూ కలశంతో ప్రదర్శన నిర్వహించారు. భక్తులు, వాహనకారులు, పూజారుల మంత్రోత్సవాల మధ్య కోలాటాలతో గుట్ట మెట్ల దారిన గుట్ట పైకి ఎక్కి పూజలు నిర్వహించారు. మొదట సోమేశ్వరలక్ష్మీనరసింహస్వామికి పూజలు, అభిషేకాలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి చర్యలు చేపడుతుందన్నారు. నియోజకవర్గంలోని పలు దేవాలయాల అభివృద్ధికి మరిన్ని నిధులు వెచ్చించి అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజలు పాడి పంటలతో సుఖ సంతోషాలతో జీవించాలని స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. కార్తిక పౌర్ణమి ఉత్సవాల్లో భాగంగా వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య ఆధ్వర్యంలో పోలీసులు బారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి వర్ధన్నపేట సీఐలు జానకిరాంరెడ్డి, శ్రీనివాసరావు, ఎస్సైలు పవన్కుమార్, రాజు, సృజన్ కుమార్, లింగారెడ్డి. యాకూబ్ హుస్సేన్, ఆలయ ఈవో మోహన్ బాబు, సిబ్బంది వెంకటయ్య, రాములు, పూజారులు డీవీఆర్ శర్మ, అనిల్ శర్మ, రామన్న, లక్ష్మన్న. మత్తగజం నాగరాజు తదితరులు ఉన్నారు.

**అలయంలో లక్ష దీపోత్సవం**

శ్రీసోమేశ్వరలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని ఆలయంలో లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ఆవరనలోని ఆంజనేయ స్వామి ఆలయం మెట్ల దారి నుంచి గోపురం వరకు లక్ష దీపాలను వెలిగించారు. దీంతో సోమేశ్వరాలయ విద్యుత్ కాంతుల నడుమ దేదీప్యమానంగా వెలుగులతో నిండిపోయింది. అదే విధంగా గ్రామ పంచాయతీ పక్కన ఉన్న సోమనాద ఆలయంలో కూడా దీపోత్సవాన్ని నిర్వహించారు.

## విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- **బిజెపి సీనియర్ నాయకులు రావుల రామ్ నాథ్**



**నిర్మల్ రూరల్, నవంబర్5(జనం సాక్షి) :** విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్మల్ జిల్లా బిజెపి సీనియర్ నాయకులు రావుల రామ్ నాథ్ తెలిపారు. బుధవారం నిర్మల్ మండలం మంజులాపూర్ గ్రామంలో చేతివృత్తుల వారికి పనిముట్లను పంపిణీ చేశారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేసి వారికి శిక్షణ ఇస్తూ, శిక్షణ కాలంలో రోజువారి ఖర్చులకు అదనంగా డబ్బులు ఇస్తున్నారని అలాగే శిక్షణ పొందిన తర్వాత ఆయా వ్యక్తులకు పనిముట్లను అందజేస్తున్నారని తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేతివృత్తుల కళాకారులను నిర్లక్ష్యం చేశారని ఆయన తెలిపారు. నిర్మల్ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి కృషి ఫలితంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో చేతివృత్తుల వారికి పనిముట్లను అందజేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు రమేష్, కరుణాసాగర్,కృష్ణ,లింగం లబ్ధిదారులు పాల్గొన్నారు

## ఎన్ హెచ్ ఆర్ జిల్లా అధ్యక్షులుగా సంపత్ రావు



**మల్హర్, నవంబర్ 05(జనం సాక్షి) :** మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన వీరమనేని సంపత్ రావు నేషనల్ హుమన్ రైట్స్ ఎన్ హెచ్ ఆర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా నియామకం అయ్యారు. ఈ మేరకు ఎన్ హెచ్ ఆర్ జాతీయ అధ్యక్షులు డాక్టర్. కెఎస్ జ్యోతిశ్వర్ రెడ్డి బుధవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వీరమనేని సంపత్ రావు మాట్లాడుతూ తన పై నమ్మకంతో జిల్లా బాధ్యతలు కట్టబెట్టిన జాతీయ అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. అవినీతి రహిత సమాజం కోసం, మానవ హక్కులను రక్షించేందుకు, ప్రజలకు మానవ హక్కుల పై అవగాహన కల్పించి చైతన్యం తీసుకురావడానికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

## రామన్నగూడెం శివాలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు

**ఏటూరునాగారం నవంబర్ 05(జనంసాక్షి) :** మండలం లోని రామన్నగూడెం గ్రామంలో శివాలయం ఆలయం వద్ద కార్తీక పౌర్ణమి వేడుకల తో సందడి నెలకొంది మహిళలు తెల్లవారుజామున భక్తి శ్రద్ధలతో గోదావరి నదిలో పుణ్య స్నానాలు చేసి శివాలయం ఆలయంలో శివుని కి ఘనంగా ప్రత్యేక పూజలు అభిషేకాలు కుంకుమార్చణ దీపారాధన తో శివుని నామస్మరణతో దేవాలయాలు మార్మోగాయి. శివాలయం ఆలయ చైర్మన్ ఎగ్గడి కోటయ్య భక్తులకనుగుణంగా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో పూజారి అరెంధ సాయి శర్మ, మాజీ సర్పంచ్ దొడ్డ కృష్ణ, మాజీ ఎంపిటిసి అల్లి సుమలత శ్రీనివాస్, కమిటీ సభ్యులు ఆకుల రోశయ్య, చిట్టెం ఆదినారాయణ, పల్లా రఘుబాబు,గడ్డం సురేష్, బొల్లె ఆదినారాయణ, ఆకుల రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.



## చిల్పూర్ దేవస్థానంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు

- **వ్రతంలో పాల్గొన్న వారందరికీ స్వామివారి చిత్రపటాన్ని బహూకరించిన చైర్మన్**
- **40 మందికి పైగా వ్రతాల లో పాల్గొన్న దంపతులు**



**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 05 ( జనం సాక్షి ) :** చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగు లు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీకమాసం సందర్భంగా కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని బుధ వారం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలు అర్చకులు ఘనంగా నిర్వహించారు. సుమారుగా 40 మంది దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్నారు. కార్తీక పౌర్ణమి కావడంతో దేవాలయం అంతా భక్తులతో కిటకిటలాడింది. వివిధ గ్రామాల నుండి పట్టణాల నుండి భక్తులు అధిక సంఖ్యల పాల్గొన్నారు. స్వామివారి వ్రతంలో పాల్గొన్న ప్రతి ఒక్క దంప తులకు దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు తాను సొంతంగా స్వామి వారి చిత్రపటాలను అందజేశారు. సాయంత్రము 6 గంటలకు సహస్ర దీపోత్సవ కార్యక్రమము నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్రావు, ధర్మకర్తల మండలి సభ్యులు గోలి రాజ శేఖర్, వేముల వెంకటేశ్వర్లు, గనగోని రమేష్,రత్నాకర్ రెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి బి లక్ష్మీ ప్రసన్న, జునియర్ అసిస్టెంట్ కె మోహన్, ప్రధాన అర్చకుడు బ్రాహ్మణ పెల్లి రవీందర్ శర్మ, అర్చ కులు సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, రికార్డు అసిస్టెంట్ వీరన్న,ఆలయసిబ్బంది విశాల్, రాజ శేఖర్,మహేష్, కృష్ణ వివిధ గ్రామాల నుండి పట్టణాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గీతాంజలి పాఠశాలలో ఘనంగా గురునానక్ జయంతి వేడుకలు



**నర్సంపేట, నవంబర్ 5 (జనం సాక్షి) :**గురునానక్ బోధనల ప్రభావం వల్ల సిక్కుమతం ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది అని గీతాంజలి ప్రిన్సిపాల్ ఎన్. రాజేష్ తెలిపారు వారిని స్మరించుకోవడం ఎంతో ఆనందకరం అని గుర్తు చేశారు. అనంతరం గురునానక్ .చిత్రపటానికి మాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొని గురునానక్ మార్గం అందరికీ ఆదర్శప్రాయం అని ముక్తకంఠంతో ఆయనను స్మరించుకున్నారు.

## కార్తీక మాస సామూహిక వనభోజనాల పోస్టర్ ఆవిష్కరణ



**భీమదేవరపల్లి నవంబర్ 5 (జనం సాక్షి):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ గ్రామ శివభక్త మార్కండేయ ఆలయంలో బుధవారం రోజు పద్మశాలి కుల బాంధవుల కార్తీక మాస సామూహిక వనభోజన మహోత్సవ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని అఖిల భారత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్ తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు బచ్చు ఆనందం,ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఊసకోయిల ప్రకాష్ మాట్లాడుతూ,ఈ నెల 9వ తేదీ ఆదివారం ఎర్రగట్టుగుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జరగనున్న సామూహిక వనభోజన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అందరూ కృషి చేయాలి. ఇటువంటి కార్యక్రమాలు పద్మశాలి కులస్తుల మధ్య సత్సంబంధాలు స్నేహభావం పెంపొందించడంలో దోహదం చేస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘం యూత్ అధ్యక్షుడు ఉడుత శ్రీనాథ్, ముల్కనూర్ పద్మశాలి యువజన సేవా సంఘం అధ్యక్షుడు చిదురాల శ్రీనివాస్,చిదురాల కిరణ్,ఆడెపు వెంకటయ్య, రాపల్లి రాజు,బండారి శ్రీనివాస్,చిదురాల ఐలయ్య,దార్ణ గణేష్, దాసరి కనకయ్య, సబ్బనీ రమేష్,వెంగళ రామస్వామి,దార్ణ రవీందర్,ఈగ శ్రీనివాస్,మోహన్, ఆడెపు రమేష్ పాల్గొన్నారు.

## తాడిచర్ల పెద్దమ్మ గుడిలో కార్తీకమాస దీపోత్సవం



**మల్హర్,నవంబర్ 05 (జనంసాక్షి) :** మండల కేంద్రమైన తాడిచర్ల పెద్దమ్మ గుడిలో కుల పెద్దమనుషులు,ఆలయ కమిటీ చైర్మన్ ముద్రవేని సురేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా అమ్మవారికి ప ం చా వ ృ తా ల తో అభిషేకం,దీపోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు.

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మ హత్య

**నూగూర్ వెంకటాపురం నవంబర్ 5(జనం సాక్షి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన పర్శిక రాజు అనే వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మ హత్య చేసుకున్న ఘటన మండలంలో చోటు చేసుకొంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం పర్శిక రాజు తండ్రి ముత్తయ్య, వయసు (38),కులం ఎస్టీ కోయ, అనే వ్యవసాయ కూలిగా జీవనం సాగిస్తుండే వాడు. గత రెండు సంవత్సరాల నుండి మద్యాన్ని అలవాటు పడ్డాడు. మద్యం మత్తులో మంగళవారం పర్శిక రాజు మద్యం సేవించి తన భార్య అయిన వెంకటలక్ష్మి ఇంకా మద్యం తాగడానికి డబ్బులు కావాలని అడిగాడు. ఆమె అతనికి మద్యం తాగడానికి డబ్బులు ఇవ్వకపోవడంతో తాగిన మైకంలో మనస్థాపం చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో రేకులకు ఉన్న ఇనుప గొట్టానికి సున్నిత ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య వెంకటలక్ష్మి ఫిర్యాదు మేరకు ఎస్సైకి తిరుపతిరావు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించారు.

## కారు బైకు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు



**పెద్దవంగర నవంబర్ 05(జనం సాక్షి) :** కారు బైకు ఎదురెదురుగా ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు సంఘటన మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానిక వివరాల ప్రకారం వర్ధన్నపేట మండలం నీలగిరి తండాకు చెందిన బానోతు గణేష్ తిరుమలగిరిలో తమ బంధువుల ఇంటికి వెళ్లి పనులు ముగించుకొని తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో పెద్దవంగర శివారు రామచంద్ర తండా సమీపంలోకి రాగానే ఇనుగుర్తి గ్రామానికి చెందిన మాలి ప్రశాంత్ తొర్రూర్ నుండి కారులో హైదరాబాదు వెళ్తున్న క్రమంలో అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టాడు. దీంతో ద్విచక్ర వాహనదారునికి గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం త్వరలోనే ఓ ప్రైవేట్ దావకానక తరలించారు.